# ఆడపిల్లలతోనే సృష్టి మనుగడ

**సేవ్ ది గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం**




వివరాలు5లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 25, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



## శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీలోని
# 9 ఎకరాల ఫారెస్ట్ భూమి కబ్జాకు యత్నం

- -జెసిబిలతో భూమి చదును చేస్తుండగా అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు
- -కబ్జాకు యాప్నిచ్చిన తాజుద్దీన్ తో పాటు మరికొందరిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు,కేసులు నమోదు
- - అటవీ శాఖ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు
- - శంషాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య



రాజేంద్రనగర్, జనవరి 24 (ప్రజా జ్యోతి) అటవీ శాఖ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ పరిధిలోని ఫారెస్ట్ భూముల కబ్జానికి సంబంధించిన వివరాలను శనివారం శంషాబాద్ ఫారెస్ట్ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వీరేశం తో కలిసి శంషాబాద్ ఫారెస్ట్ డివిజ నల్ ఆఫీసర్ వెంకటయ్య వివరాలు వెల్లడించారు.శంషాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఎయిర్పోర్ట్ కాలనీ పక్కనే కొత్త వాళ్ళు కూడా రోడ్డులో డోమ్ వీర్ అనే

వివరాలు4లో..



## ప్రధానమంత్రి ఆదేశాల మేరకు...
# 'వికసిత్ భారత్ 2047'

**- చాంద్రాయణగుట్టలోని సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్లో 18వ విడత ఉద్యోగ మేళా**

కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే ప్రయత్నాల్లో భాగంగా అన్ని మంత్రిత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నిర్దిష్ట కాలపరిమితితో నియామక ప్రక్రియలను చేపడుత ందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి తెలిపారు.హైదంాబాద్లోని చాంద్రాయణగుట్టలో గల సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్లో శనివా రం నిర్వహించిన 18వ విడత ఉద్యోగ మేళాలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాల్లో

వివరాలు3లో..



## బంగారు నంది అవార్డు అందుకున్న ప్రముఖ గాయకులు
# బాసారం భీమ్ రావు

**బాసారం భీమ్ రావు గానం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది**

**సంగీత రంగంలో భీమ్ రావు చేసిన సేవలు మరువలేనివి**

**చింతకుంట రామ్ మాణిక్యరావు**

కూకట్ పల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి) : సంగీతం రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న కూకట్ పల్లికి చెందిన ప్రముఖ గాయకుడు బాసారం భీమ్ రావు ప్రతి ష్టాత్మకమైన బంగారు నంది అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కళా రంగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రొఫె షనల్ సింగర్, మెలోడి క్వీన్ ఇందిర ఆర్ట్స్ ఫౌండేషను

వివరాలు7లో..

## పెండింగ్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వివరాలు10లో..




## బుల్లెట్ వాహనాల చోరీ
# ముఠా గుట్టు రట్టు

- ఇద్దరి నిందితుల అరెస్టు, పరారీలో మరో ఇద్దరు మీడియాతో వివరాలు వెల్లడించిన ఏసీపి శంకర్ రెడ్డి

8లో..



# పేద ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - బాధ్యత కుటుంబాలకు చెక్కులు అందజేసిన వి. జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,జనవరి 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ వి జగదీశ్వర్ గౌడ్. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం టీపీసీ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్ర దించ



గా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, శనివారం వారికి మంజూరైన చెక్కుల ను నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితులకు అందచేశారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మేలు జరిగేలా కృషి చేస్తున్నారని అన్నారు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉన్నదని,అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుంది. ముఖ్యంగా సంక్షోభ సమయాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రాణాలను కాపాడడంలో సీఎంఆర్ ఎఫ్ కీలక పాత్ర పోషించిందని అని ఆయన అన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైనప్పుడు మొత్తం కుటుంబం ఆర్థికంగా నష్టపోతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,మన్నేపల్లి సాంబశివ రావు,సంజు,కామోజీ, లక్ష్మణ్,విష్ణు, బాలకృష్ణ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు మహిళల భద్రత కోసం : విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్

**శేరిలింగంపల్లి, జనవరి 24 (ప్రజాజ్యోతి):**మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం 17.01.2026 నుంచి 23.01.2026 వరకు పలు విస్తృత చర్యలు చేపట్టమని డీసీపీ సృజన కరణం తెలిపారు.ఆపరేషన్ స్మైల్ – లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 119 జెజె చట్టం కేసులు నమోదు చేసి 337 మంది చిన్నారులను, అంటే 329 మంది బాలురను మరియు 08 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు. సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 176 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా,బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 55 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 45 పెటీ కేసులు నమోదు కాగా,మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు.అదేవిధంగా,మహిళల నుండి అందిన 18 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు.భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు / సీడీఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు.ఈ కేంద్రాల ద్వారా 30 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు.సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు




మానవ అక్రమ రవాణా,బాలల అక్రమ రవాణా,బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం,సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం,భిక్షాటన,సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు,సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 4260మంది ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098,డయల్ 100, సైబర్ హెల్ప్ లైన్ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.

# ప్రజాజ్యోతి 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన మధుయాష్కి గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి24(ప్రజాజ్యోతి)** ప్రజాజ్యోతి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యులు మధు యాష్కి గౌడ్ హయత్ నగర్ టీ నగర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో శనివారం సీనియర్ జర్నలిస్ట్,ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ తో కలసి ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ ప్రజా జ్యోతి దినపత్రిక అనతి కాలంలోనే మంచి గుర్తింపు పొంది సంచలన వార్త కథనాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు పత్రికలు నడుం బిగించాలన్నారు. పత్రికలు తమ వార్త కథనం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాయన్నారు.సోషల్ మీడియా హల్చల్ చేస్తున్న నేటి రోజుల్లో కూడా పత్రికలకు ఆదరణ తగ్గలేదంటే పత్రికలపై పాఠకులకు ఉన్న ఆదరాభిమానాలన్నారు. నేటికీ చాలామంది పత్రికా అభిమానులు ఉదయం లేవగానే పత్రికను చదువుతూ పేజీలు తిరగేస్తే గాని వారికి తెల్లవారదన్నారు.అంతలా పత్రికలు ప్రజల జీవితాలలో మమేకం అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజ్జి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్,హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్ యాదవ్,మధుయాష్కి గౌడ్ పర్సనల్ అసిస్టెంట్( పిఏ) శ్రీనివాస్ గౌడ్,జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బాపూజీనగర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఆశీర్వాదం పదవి విరమణకు ఘన సత్కారం





**బోయిన్ పల్లి, జనవరి 24.(ప్రజా జ్యోతి):** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, వారి భవిష్యత్తు ఉన్నతికి నిరంతరం కృషి చేసిన బాపూజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్?ఎం) ఆశీర్వాదం పదవి విరమణ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, పదవి విరమణ బాధాకరమైనదైనా, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మనస్సుల్లో హెచ్?ఎం ఆశీర్వాదం చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన, సంతోషభరితమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అజిత్, శ్రీకాంత్, షకీబ్ హుస్సేన్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా సాక్షి టెక్నో స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు




**ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి** హస్తినాపురం డివిజన్ అనుపమ నగర్ కాలనీలో "సాక్షి టెక్నో స్కూల్ " వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం చేసి, విద్యా జ్యోతిగా అలంకరించారు. అనంతరం వసంత పంచమి విశిష్టతను వివరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం విశేషంగా నిలిచింది. "స్కూల్ చైర్మన్ మహిజ రెడ్డి" మాట్లాడుతూ, విద్యకు, సంస్కృతికి ప్రాధాన్యతనిచ్చేలా ప్రతి సంవత్సరం వసంత పంచమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు పిల్లల్లో జ్ఞానం, శ్రద్ధ, సంస్కారాలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, డాక్టర్ అశోక్ నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. వసంత పంచమి సందర్భంగా స్కూల్ ప్రాంగణం భక్తి, ఆనంద వాతావరణంతో కళకళలాడింది. అని అన్నారు

# గిగ్గిల్ కిడ్జ్ ప్లే స్కూల్ నూతన ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి** ఆర్ ఎన్ రెడ్డి నగర్ దగ్గర బాలాజీ నగర్ లో "ది గిగ్గిల్ కిడ్జ్ ప్లే స్కూల్" నూతనంగా ప్రారంభమైంది. వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి విద్యకు ప్రతీక అయిన సరస్వతి దేవిని ప్రార్థించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యారంభానికి శుభారంభం చేశారు. పూజా కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ కె నవ్య శ్రీ. నేతృత్వంలో నిర్వహించారు. అలాగే పాఠశాల డైరెక్టర్లు స్వప్న.ఎన్, నవ్య శ్రీ.ఎస్ పాల్గొని చిన్నారులకు ఆశీర్వాదాలు అందించారు. వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయించడం వల్ల పిల్లల చదువుల్లో మంచి ఆరంభం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొని పాఠశాల అభివృద్ధికి శు భాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు అనుకూలమైన వాతావరణంలో నాణ్యమైన ప్రీ-ప్రైమరీ విద్య అందించడమే లక్ష్యంగా ఈ ప్లే స్కూల్ పని చేయనుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# న్యూ బోయిన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత బాలుర హై స్కూల్‌కు నూతన హెడ్‌మాస్టర్‌గా మంజుల



**బోయిన్‌పల్లి, జనవరి 24 (ప్రజాజ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత బాలుర హై స్కూల్‌కు నూతన హెడ్‌మాస్టర్‌గా మంజుల శనివారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో సంగారెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా సేవల ందించిన మంజుల, పదోన్నతి పొందుతూ బోయిన్‌పల్లి హై స్కూల్‌కు హెడ్‌మాస్టర్‌గా బదిలీపై నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్‌తో పాటు బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన పలువురు ప్రముఖులు మంజులను శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యా రంగంలో ఆమె అనుభవం, సేవాభావం పాఠశాల అభివృద్ధికి దోహదపడతాయని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షకీబ్ హుస్సేన్, శశిరాజ్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**కుత్బుల్లాపూర్ జనవరి 24(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పండగ వెంకటేష్ ముదిరాజ్ శ్రీకాంత్ గౌడ్ పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఆర్ సాదు యాదవ్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ శివారెడ్డి నరసింహారెడ్డి రాజు చారి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రైతులకు నష్టపరిహారం ప్రకటించాకే రోడ్డు సర్వే చేయాలి

**- రైతులకు సమాచారం ఇవ్వకుండా రోడ్డు సర్వే ఎలా చేస్తారు**

**--- బిఆర్ఎస్ జిల్లా జెడ్పిటిసి బుర్కుంట సతీష్**

**నర్కుడలో రేడియో రింగ్ రోడ్ సర్వే ను అడ్డుకున్న రైతులు,బిఆర్ఎస్ నాయకులు**





**రాజేంద్రనగర్, జనవరి 24 (ప్రజా జ్యోతి)** రైతులకు నష్టపరిహారం ప్రకటించాకే రోడ్డు సర్వే చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బుర్కుంట సతీష్ అన్నారు.

రంగారెడ్డి జిల్లా కొత్వాల్ గూడ ఔటర్ రింగ్ రోడ్డు నుండి కొడంగల్ వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేడియల్ రింగురోడ్డు సర్వే పనుల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పరిధిలో రెవెన్యూ, హెచ్ఎండి అధికారుల సర్వే చేయడానికి రావడంతో అక్కడ రైతులు తమకు ఎలాంటి సమాచారం లేకుండా ఎలా సర్వే చేస్తారని రెవెన్యూ, హెచ్ఎండి అధికారులను అడ్డుకున్నారు. రైతులకు బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా మద్దతు ప్రకటించి రైతుల పక్షాన ఉండి పోరాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, రాష్ట్రంలో ఏ ఒక రైతు పేద ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు ఇప్పటి వరకే శంషాబాద్ నుండి ఉన్న రోడ్డును విస్తీర్ణం చేస్తే సరిపోయేదని కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత ప్రయోజనాల కొరకు నూతనంగా రేడియల్ రింగురోడ్ ని వేసుకోవడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఈ రేడియో రింగ్ రోడ్ వల్ల ఎంతో మంది రైతు లు, ఎంతోమంది పేద ప్రజలు ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి ప్లాట్లు కొనుగోలు చేశారని, ఇప్పుడు వారంతా స్థలాలను కోల్పోయే రోడ్డును పడుతున్నారన్నారు. ప్రభుత్వం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ సర్వేను కొనసాగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటివరకు రైతులకు ఎంత నష్టపరిహారం ఇస్తామని, కూడా చెప్పకుండా రైతులకు సమాచారం ఇవ్వకుండా సర్వే ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. ఇలాగే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్లాట్లు కొనుగోలుదారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

**- పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పది లక్షలు విరాళం**





**చేవెళ్ల జనవరి 24(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ బాలుర పాఠశాల 1990 బ్యాచ్ 7 వ తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి 10 లక్షలు విరాళంగా అందజేశారు. చేవెళ్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి పాఠశాల పూర్వ విద్యార్థులు మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు వచ్చారు. శనివారం చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, బండారి చెన్నారెడ్డి, నవచైతన్య స్కూల్ యాజమాన్యం ముప్ప అమరేందర్ యాదవ్ గడ్డం దయానంద్ దాతలుగా నిలిచి పది లక్షల వ్యాయంతో నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి అభివృద్ధి కోసం దాతలు చేసిన కృషిని పలువురు అభినందించారు. పూర్వ విద్యార్థుల సహకారం దాతల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వ పాఠశాల మరింత అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, గుత్తి మల్లేష్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, బండారి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రె డ్డి, ఆనంద్ చారి, లియాకత్, బండారి శ్రీకాంత్ రెడ్డి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆదేశాల మేరకు... 'వికసిత్ భారత్ 2047' సాధన లక్ష్యంగా నిర్దిష్ట కాలపరిమితిలో ఉద్యోగ మేళాలు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**- చాంద్రాయణగుట్టలోని సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో 18వ విడత ఉద్యోగ మేళా**








కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే ప్రయత్నాల్లో భాగంగా అన్ని మంత్రిత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నిర్దిష్ట కాలపరిమితితో నియామక ప్రక్రియలను చేపడుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్టలో గల సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన 18వ విడత ఉద్యోగ మేళాలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాల్లో నియామక ప్రక్రియ క్రమబద్ధీకరణ, వేగవంతం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు 2022 నుంచి రోజ్‌గార్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. "కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన యువత వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తారు" అని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగంలో ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా... అంకుర సంస్థలను ప్రోత్సహించడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి కల్పనను పెంచడంపై కేంద్రం దృష్టి సారించిందని ఆయన తెలిపారు. "ప్రస్తుత ప్రపంచ అనిశ్చితుల మధ్య ప్రపంచ దేశాలకు భారత్ నమ్మకమైన గమ్యస్థానంగా ఉంది. ఆయా దేశాల నుంచి వచ్చే కొత్త పెట్టుబడులు మన దేశంలో ఉద్యోగాలను సృష్టించడంలో సహాయపడతాయి" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 213 మంది అభ్యర్థులకు కేంద్ర మంత్రి నియామక పత్రాలను అందజేశారు. సీఆర్పీఎఎలో 179, ఎస్ఎస్బీలో 5, ఐటీబీపీలో 16, బీఎస్ఎఫ్‌లో 5, ఐఎఫ్ఎల్‌యూలో 1, ఐఐటీ–హైదరాబాద్?లో 3, బ్యాంక్ ఆఫ్ బరోడాలో 1, విద్యా మంత్రిత్వ శాఖలో 3 ప్రొఫెసర్ పోస్టులు వీటిలో భాగంగా ఉన్నాయి. ఉద్యోగం పొందిన వారిలో 15 మంది మహిళలు ఉన్నారు. సౌత్ జోన్ మెడికల్ ఐజీ గణేష్ చంద్ర పాడి, హైదరాబాద్ సెంటర్ డీఐజీ ఉదయ భాస్కర్ బిల్లా, కమాండెంట్ మోహన్ దాస్ కోబ్రుగాడే సహా సీనియర్ సీఆర్?పీఎఫ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 18వ రోజ్‌గార్ మేళాను దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో నిర్వహించారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కొత్తగా నియమితులైన 61,000 మంది అభ్యర్థులు... హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆరోగ్య ం–కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం, ఉన్నత విద్యా విభాగం సహా భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో చేరనున్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ

**తలకొండపల్లి జనవరి24 (ప్రజాజ్యోతి):** ఒక వ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను తలకొండపల్లి పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో రికవరీ చేసి బాధితుడికి శనివారం సెల్ ఫోను అప్పగించారు. స్థానిక ఎస్ఐ కే. శేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పడకల్ గ్రామానికి చెందిన సాయిరెడ్డికి దాదాపు రూ. 30వేల విలువ గల సెల్ ఫోన్ పడకల్ గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో సెల్ ఫోన్ పోయి ంది. బాధితుడు పోలీసుల సహాయంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్ సైట్ లో పూర్తి వివరాలు పొందుపరచగా శనివారం సీఈఐఆర్‌పోర్టల్ విధులు నిర్వహిస్తున్న కానిసేబు ల్ బి. జాషువా సెల్ ఫోన్ కనుక్కొని తలకొండపల్లి ఎస్ఐ కే. శేఖర్ చేతుల మీదుగా బాధితునికి అప్పగించడం జరిగింది. దీంతో కానిస్టేబుల్ జాషువాను ఎస్ఐ ఎ. శ్రీకాంత్ అభినందించినారు.



# కాప్రా డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

## - కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి..




**కాప్రా సర్కిల్, జనవరి 24 (ప్రజాజ్యోతి)** కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ఎల్లారెడ్డి గూడాలోని కృష్ణ నగర్ కాలనీలో రూ. 45 లక్షల తో నూతన సీసీ రోడ్ల ను మరియు సాయిరాం నగర్ కాలనీలో రూ. 23 లక్షల వ్యయంతో రెండు నూతన పవర్ బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివ మణి మాట్లాడుతూ - ఈరోజు కాప్రా డివిజన్లోని ఎల్లారెడ్డిగూడ కృష్ణ నగర్లో రూ. 45 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రధానదారుల సిసి రోడ్ నిర్మాణ పనులను పూర్తిచేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించామన్నారు. అనంతరం సాయిరాం నగర్ కాలనీలో రూ. 23 లక్షల వ్యయంతో రెండు నూతన పవర్ బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభిం చామన్నారు. కృష్ణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఏర్పాటుచేసిన అభినందన సమావేశంలో ప్రసంగిస్తూ కాలనీ ఏర్పడినప్పుడు నుంచి పలు అభివృద్ధి పనులు అనగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, త్రాగు నీరు, కాలనీ ప్రధాన దారి నిర్మాణం, పార్కుల అభివృద్ధి పనులు చేపట్టానని పేర్కొన్నారు. డివి జన్ అభివృద్ధికి తాను సాయశక్తుల కృషి చేస్తున్నానని, డివిజన్లో ప్రతి కాలనీలో ప్రతిరోజు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, గౌరవ ముఖ్యమంత్రి రేవం తన్న కాంగ్రెస్ పాలనలో డివిజన్ అభివృద్ధికి నిధులు సమృద్ధిగా సమకూర్చడం జరుగుతుందన్నారు. అతీ త్వరలో కాలనీ అసోసియేషన్ ఆఫీస్ వెనుక పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి ఓపెన్ జిమ్, పచ్చని మొక్కలతో ఆధునిక హంగులతో ఆహ్లాదకరమైన పార్క్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చామన్నారు. అనంతరం సాయిరాం నగర్ కాలనీలో రూ. 23 లక్షల వ్యయంతో రెండు నూతన పవర్ బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. దీంతో సాయిరాం నగర్, సాయి నగర్, డబల్ బెడ్ రూమ్స్ కాలనీలకు నీటి కష్టాలు తీరనున్నాయి తెలిపారు. పేద బడుగు ప్రజలు అధికంగా నివసించే సాయిరామ్ నగర్, సాయి బాబా, సాయినగర్, ఇందిరానగర్లలో భూ గర్భ డ్రైనేజి, త్రాగునీరు, రోడ్ల నిర్మాణం,పవర్ బోర్లు ఏర్పాటు, విధ్యుత్ దీపాల ఏర్పాటు, ఒక్క ఎకరాలో ఉన్న స్మశానవాటికకు 5ఎకరాల స్థలం కేటాయించి మొత్తం 6 ఎకరాల్లో హిందూ-ముస్లిం-క్రైస్తవులకు రెండేసి ఎకరాల స్మశానవాటికలు నిర్మించడం, రజకులకు 20 గుంటల ధోబి ఘాట్ స్థలం కేటాయించడం వంటి అభివృద్ధి చేపట్టానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మాట్లాడుతూ- కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కాప్రాడ్యుయేషన్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కృషితో కాప్రా డివిజన్లో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి మరియు డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఇద్దరు నాయకుల స్ఫూర్తిదాయక నాయకత్వంలో కాప్రా డివిజన్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా కృష్ణ నగర్ కాలనీ మరియు సాయిరాం నగర్ మరియు డబల్ బెడ్ రూమ్స్ కాలనీల రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణికి ధన్యవాదాలు తెలుపుతూ, శాలువాలతో ఘనంగా సత్కరించారు. సియం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజోపయోగ పథకాలు అమలు జరుగుతుండటంతో పాటు అభివృద్ధి పనులు కూడా నిరవధికంగా కొనసాగుతున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, డైరెక్టర్ పూర్ణ యాదవ్, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, ఆదెపు శ్రీనివాస్, షాబుద్దీన్, మురళి, తోటకూర శ్రీకాంత్, శ్రీకాంత్ గౌడ్, కే రాజు, రిజ్వాన్ ఖాన్, జగదీష్ గౌడ్, టిల్లు యాదవ్, సంతోష్ చారి, సత్తిరెడ్డి, జగదీష్ రెడ్డి, సోంనాథ్ తదితరులు మరియు కృష్ణా నగర్ కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, సెక్రటరీ శ్రీ జైకుమార్, ట్రెజరర్ చిన్న, ప్రతినిధులు బి శ్రీనివాస్, బోగాడి శ్రీనివాస్, అప్పిరెడ్డి, స్నేహలత,లావణ్య, సభ్యులు, కాలనీ వాసులు పాల్గొనగా,సాయిరామ్ నగర్ మరియు డబల్ బెడ్ రూమ్స్ కాలనీల

# శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీలోని 9 ఎకరాల ఫారెస్ట్ భూమి కబ్జాకు యాత్నం

**-జెసిబిలతో భూమి చదును చేస్తుండగా అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు**

**-కబ్జాకు యాప్నిచ్చిన తాజుద్దీన్ తో పాటు మరికొందరిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు,కేసులు నమోదు**

**- అటవీ శాఖ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**- శంషాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య**








**రాజేంద్రనగర్, జనవరి 24 (ప్రజా జ్యోతి)** అటవీ శాఖ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ పరిధిలోని ఫారెస్ట్ భూముల కబ్జానికి సంబంధించిన వివరాలను శనివారం శంషాబాద్ ఫారెస్ట్ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వీరేశం తో కలిసి శంషాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య వివరాలు వెల్లడించారు. శంషాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఎయిర్పోర్ట్ కాలనీ పక్కనే కొత్త వాళ్ళు కూడా రోడ్డులో డోమ్ వీర్ అనే రిజర్వ్ ఫారెస్ట్ ఉందన్నారు. సర్వేనెంబర్ 626/2 లో 176 ఎకరాలు ఉంటుందన్నారు. 166 ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్ గా గుర్తించే ఫినిషింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పశువుల మేత కొరకు 9.05 ఎకరాలను వదిలిపెట్టడం జరిగిందన్నారు. వదిలిపెట్టిన భూమి చుట్టూ ఫినిషింగ్ ఏయలేదని, పశువులు మేత కొరకు వీలుగా ఉండేందుకు వదిలేసామన్నారు. కానీ ఈ మధ్యకాలంలో 9.5 ఎకరాల భూమిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూ కబ్జాదారులు కన్ను వేసి కబ్జాకు యార్నిస్తు న్నారన్నారు. శుక్రవారం కొందరు వ్యక్తులు రిజర్వ్ ఫారెస్ట్ భూమిని జెసిబిలతో చదును చేస్తూ కబ్జాకు యాత్నించాలని మా ఫారెస్ట్ అధికారులు గుర్తించడం జరిగిందన్నారు. అక్కడికి వెళ్లిన ఫారెస్ట్ అధికారులు పళ్ళను నిలిపివేసి రెవెన్యూ అధికా రులతో పాటు పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ ను కూడా కలిసి మా రికార్డులు చూపించి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫారెస్ట్ భూములు కబ్జా చేయడానికి ప్రయత్నించిన తాజుద్దీన్ తో పాటు మరికొందరిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఫారెస్ట్ భూములను ఎవరో కబ్జా చేయడానికి ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు మిగిలి ఉన్న 9.5 ఎకరాల భూమికి రెవెన్యూ అధికారులతో ఫినిషింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.

# ఘనంగా శ్రీ మాత యోగ అన్నపూర్ణేశ్వరి దేవి 26వ వార్షిక మహోత్సవం

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి)** : శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి దేవి షష్ఠి వింశతి (26వ) వార్షిక మహోత్సవం గాజులరామావరం, మహాదేవ పుంలోని శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి దేవి వార్షిక మహోత్సవము సందర్భంగా శ్రీ యోగాచార్య పూజ్యశ్రీ జగన్ గురూజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, కుకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి దేవి ఆశిస్సులు పొందారు. ఈ కార్యక్రమం లో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రావు, గొట్టిముక్కల జశ్వంత రావు, మోలుగు బీంరావ్, మేకల సుదర్శన్, నళిని కాంత్, శివ చౌదరి, పిడికిటి గోపాల్ చౌదరి, స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ కు చెందిన రోహింగ్యాలను దేశం నుండి తిరిగి పంపే వరకు నిరంతర పోరాటం చేస్తాం

## భాగ్యనగరాన్ని అసాంఘిక శక్తుల నుండి కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి) :**"జాగో భాగ్యనగర్ -- చలో బాలాపూర్" అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమ ంలో భాగంగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నిజాంబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతా రావు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి భూమ ండల జీవన్, మోహిత్ తో కలిసి జెండా ఊపి బాలాపూర్ కు బయలుదేరిన బస్సుల ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ దేశ భద్రత, రాష్ట్ర శాంతి, హిందూ ధర్మ రక్షణకు ముప్పుగా మారుతున్న అక్రమ చొర బాట్లపై ప్రజలంతా అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. భాగ్యనగరాన్ని అసా ంఘిక శక్తుల నుండి రక్షించు కోవాలంటే ఇలాంటి ఉద్యమాలు అత్యవసరమని ఆయ న పేర్కొన్నారు. బంగ్లాదేశ్కు చెందిన రోహింగ్యా చొరబాటుదారులను దేశం నుం చి పూర్తిగా తిరిగి పంపే వరకు నిరంతరంగా పోరాడి భాగ్యనగరాన్ని కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వయంగా బస్సులో ప్రయాణిస్తూ బాలాపూర్ లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభకు బయల ు దేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తూము శైలేష్ కుమార్, చంద్రశేఖర్ గుప్తా, పిట్ల మనోహర్, కార్య కంర్తలు, హిందూ సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు.

## ఖానాపూర్‌లో పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ





**తలకొండపల్లి జనవరి24 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో దాత గోగికార్ రమేష్ అధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి శనివారం నాయకులతో కలిసి ఆయన భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆలయాలు ప్రశాం త తకు నిలయాలని ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలని వారన్నారు.భక్తి భావ ంతోనే ప్రజలకు ముక్తి లభిస్తుందని వారు కొనియాడారు.ఆలయాలు అభివృద్ధి చేస ుకోవడం అందరి కర్తవ్యంగా భావించాలని వారు తెలిపారు .అనంతరం ఖానాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి సిపాయి డ్రస్సులను నాయకులతో కలిసి గ్రా మపం చాయతీ ఆవరణంలో పంపిణీ చేశారు.గ్రామ పంచాయతీ సిబ్బందిని గౌంˇవించు కోవడం ప్రజల కర్తవ్యంగా భావించాలని నాయకులు పేర్కొన్నారు.గ్రామ పం చాయ తీ సిబ్బందితోనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని వారు తెలిపారు.ఈ కార్యక్రˇమంలో గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్,మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి గ్రామ పెద్దలు,నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయి నుంచే ఉన్నతంగా చదవాలి

### సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్

### విద్యార్థులకు టైలు, బ్యాడ్జీలు, బెల్టుల అందజేత

**యాచారం, జనవరి 24 (ప్రజాజ్యోతి):** గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో మేడిపల్లి నక్కర్తలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ ముచ్చర్ల సు గుణ సంపత్ విద్యార్థులకు టైలు, బ్యాడ్జీలు, బెల్టులు పంపిణీ చేశారు. టైలు, బ్యాడ్జీ లు, బెల్టులు పంపిణీ విద్యార్థుల క్రమశిక్షణ, విద్యార్థుల ఏకరూపకత, విద్యార్థుల ఐక్యతˇతోపాటు సామాజిక, ఆర్థిక అసమానతలు తగ్గించేలా సమా నత్వంగా ఉండేలా దోహదపడతాయన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల కోసం ఏ అవసరం వ చ్చిన తన దృష్టికి తీసుకొస్తే సహకారం అందించడంలో ముం దుంటామన్నారు. ప్రాథమిక విద్య ప్రగతికి నాంది అని ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు ఉన్నతంగా చదవాలని కోరారు. ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్రాజ్ గౌడ్, ఏవిజి ఫౌండేషన్ చైర్మన్ ఆడాల గణేష్, జంగారెడ్డి ప్రిన్సి పాల్ శ్రీనివాస్, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డి మృత దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**తలకొండపల్లి జనవ రి24 (ప్రజాజ్యోతి)** :రంగారెడ్డి జిల్లా తలకొ ండపల్లి మ ండల పరి ది లోని ఖానా పూర్ గ్రామా నికి చెందిన గోపాల్ రెడ్డి అనా రోగ్య ంతో బాధ్ఎ డుతూ శని వారం ప ర మపది ంచారు .స్థానిక గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శనివారం వెం టనే గ్రామానికి చేరుకొని గోపాల్ రెడ్డి మృత దేహ ానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి వ ునోధైర్యాన్ని కల్పించారు.గోపాల్ రెడ్డి అంతిమ యాత్రలో ఆయన పాల్గొ న్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సహోదరులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**




**కూకట్ పల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం మూసాపేటలోని పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్ లో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల ను, దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలను, నాయకులను, కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు పూర్తిస్థానాలు గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై వారి నుండి సలహాలు సూచనలు సేకరించారు. బూత్ లెవెల్ కమిటీలను నియమించేందుకు త్వరలో డివిజన్ స్థాయి నాయకులతో సమా వేశం ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నా రు. ప్రభుత్వం అవ ులు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృత ంగా తీసుకెళ్ళేలా చ ర్యలు తీసుకోవడం, అర్హులైన లబ్ధిదారులందరికీ వాటి ఫలాలు అందేలా చూడటం కార్యకˇర్తల బాధ్యత అని రమేష్ ప్రకటించారు. ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని ప్రత్యర్థి పార్టీల వ్యూహా లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచే యాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయ కులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివి జన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కా ంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయˆకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభి మానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్టీ నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం

**సయ్యద్ ఆఫ్సార్‌కు ఘన సన్మానం చేసిన సిపిఐ మండల నాయకులు**

**ఆఫ్సార్ మార్గదర్శకత్వంలో భూ పోరాటాలు కొనసాగిస్తాం**

**-సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి**



**రాజేంద్రనగర్, జనవరి 24 (ప్రజా జ్యోతి)** పార్టీ నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం సిపిఐ రాష్ట్ర నాయకులు అప్సర్ ఖాన్ అని సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి అన్నారు.సీపీఐ పార్టీ పట్ల నిబద్ధత, నాయకుల పట్ల గౌరవానికి ప్రతీకగా నిలిచేలా సీపీఐ మండల కార్యదర్శి నర్రగిరి తన రాజకీయ గురువు, సీపీఐ సీనియర్ రాష్ట్ర నాయకులు సయ్యద్ ఆఫ్సార్?ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో పాదాభివందనం చేసి గౌరవం చాటారు.శంషాబాద్ మండలంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ తన రాజకీయ జీవితానికి మార్గదర్శకుడిగా నిలిచిన సయ్యద్ ఆఫ్సార్‌ను ఆయన స్వగృహంలో కలిసి సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పార్టీ కోసం, ప్రజల కోసం పోరాడే తత్వాన్ని తనలో నాటిన రాజకీయ గురువు ఆఫ్సార్ సూచనలు, సలహాలతో భవిష్యత్తులో పార్టీకి మరింత అంకితభావంతో పని చేస్తానని ఆయనకు మాట ఇచ్చానన్నారు.శంషాబాద్ మండలంలోని చారినగర్ భూ పోరాటాన్ని విజయవంతంగా నిర్వహించి పేదలకు పట్టాలు ఇప్పించడంలో సయ్యద్ ఆఫ్సార్ పాత్ర చారిత్రాత్మకమని నర్రగిరి గుర్తు చేశారు. ఎన్నో భూ పోరాటాలకు నాయకత్వం వహించి, పేదల హక్కుల కోసం నిరంతరం ఉద్యమించిన ఆయన అనుభవం, ఉద్యమ స్ఫూర్తి తనకు ప్రేరణగా నిలిచిందన్నారు.భవిష్యత్తులో కూడా సయ్యద్ ఆఫ్సార్ మార్గదర్శకత్వంలో పేదలు, కార్మికుల హక్కుల సాధన కోసం భూ పోరాటాలను మరింత ఉద్ధృతంగా కొనసాగిస్తామని నర్రగిరి స్పష్టం చేశారు. సీపీఐ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉద్యమ పంథాలో ముందుకు సాగుతామని తెలిపారు.



## ఆడపిల్లలతోనే సృష్టి మనుగడ

### సేవ్ ది గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం

**హైదరాబాద్ జనవరి 24(ప్రజా జ్యోతి)**బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, హక్కులపై అవగాహన పెంచడమే బాలికల దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమని డాక్టర్ స్ర వంతి, రాగి స్వప్న, సునిత అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సంధర్బంగా సో మాజిగూడ సేవ్ ది గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రతి బాలికకు సమాన అవకాశాలు కల్పిస్తేనే సమాజం ముందుకు సాగుతుందని, బాలికల సాధి కారతే దేశాభివృద్ధికి పునాది అన్నారు. సేవ్ ది గర్ల్ చైల్డ్ సంస్థ నుంచి పాఠశాల, కళా శాల విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సంఘటనలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఆడపిల్లల ఎదుగుదలలో అన్ని రంగాల సహాయ, సహకారం అ వసరం అన్నారు. ఆడపిల్ల అంటే అదిదేవత అని, ఆడపిల్లలతోనే సృష్టి మనుగడ సా ధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రియ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

### సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్

### బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ. లక్ష అందజేత



**యాచారం, జనవరి 24 (ప్రజాజ్యోతి):** మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. మేడిపల్లి నక్కర్తలో కందడి నరసింహ ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబానికి ఎలాగైనా అండగా ఉండాలన్న సంకల్పంతో ఆర్థికంగా చేయ ూత నిచ్చేలా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ముందుకొచ్చింది. మృతుడి పిల్లల భవిష్యత్తు దృష్ట్యా కుటుంబానికి ఆదరణగా, అండగా ఉండేలా నాయకులు, కార్యకర్తలు రూ. ల క్ష చందాలు పోగు చేశారు. పోగైన మొత్తాన్ని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం, మాజీ సర్పంచ్ ఎరు కలి బాలరాజ్ గౌడ్, చిగురంత సికిందర్ రెడ్డి, ఏవిజి ఫౌండేషన్ చైర్మన్ ఆడాల గణేష్ చేతుల మీదుగా మృతుడి కుటుంబం తరపున పెద్ద కురుమ కలకొండ బీరప్ప కు అందజేశారు. భవిష్యత్తులో కూడా మృతుడి కుటుంబానికి అండగా ఉంటూ తమ వంతు సహకారం అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు జమ్మ గుండాలు, వార్డు సభ్యులు మక్కపల్లి మహేష్, ముచ్చర్ల ప్రకాష్, బన్నే జంగయ్య, బేత జంగయ్య, గడ్డం మల్లేష్, కలకొండ మల్లేష్, బండ రాజు, ఏరకలి కృష్ణ, జమ్మ శివ ,మొరుగు మహేష్, బండ బీరప్ప, పోలే జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూరారం మెయిన్ రోడ్డులో ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలని అధికారులకు వినతి



**కుత్బుల్లాపూర్ జనవరి 24(ప్రజా జ్యోతి)** సూరారం మెయిన్ రోడ్డు లో ఉన్న ట్రాన్స్ఫురాన్ని తొలగించాలని ఏ ఈ వీరేశం డిఈ శ్రీనివాస్ , స్థానిక కార్పొరేటర్ కు,సామాజిక, పర్యవరణ ప్రేమికుడు, కొలరవీందరుముదిరాజ్, వినతిపత్రం ఇవ్వడం జరిగింది కాలనీ కి, వందలాది, భారీ వాహనాలు, తిరుతాయి,, దీని వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని గతంలో దీనికి ఒక లారీ కూడా తగిలిందని,ఆనవాళు ్ల,అధికారులకు చూపిండం, స్థానికులు అందరూ కలిసి సూచించడం జరిగింది త్వర లోనే దాన్ని పైకి, ప్రక్కకు, మార్చే విధంగా ఆలోచన చేస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగిందిఈ, సమస్యను, గత, 5ఎ ండ్ల నుండి, ప్రజవానిలో కుడా వినతి పాత్ర ఇ చ్చి నాము ఈ యొక్క కార్యక్రమంలో స్థానికులు కృష్ణారెడ్డి రాజు హుస్సేన్ రామ్మో హన్ మొదలగు వారు పాల్గొన్నారు,

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ





**చేవెళ్ల, జనవరి 24(ప్రజా జ్యోతి):**రావులపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (యూపీఎస్) లో విద్యార్థులకు క్రీడా దుస్తులను సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ పంపిణీ చేశారు. గోటూరి రామచంద్రయ్య గౌడ్ చొరవతో, గోటూరి విజయ్ కుమార్ ఆర్థిక సహకారంతో దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఎన్. పురందేశ్వర్ హాజరయ్యారు. గ్రామీణ విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో దాతలు ఈ సహాయం అందించినట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం సహకరి ంచిన దాతలను, అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సర్పంచ్?ను పాం ఠశాల సిబ్బంది, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య్రకమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆశీర్వాదం, ఉపాధ్యాయులు లక ్ష్మణ్, అంగన్వాడీ ఉపాధ్యాయిని శ్రీమతి కమల, ఉపసర్పంచ్ అనూష, అంజన్ కుమా ర్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మల్లీశ్వరి, హనుమంత్, జ్యోతి, వెంకటేష్, గో పాల్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కేసా రం నరేందర్, మాజీ ఉపసర్పంచ్ నాగిరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు హనుమంత్ రెడ్డి, గజ్జెల యాదయ్య, అశోక్, బుద్ధనోల్ల నీరజ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగం, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ ఆణిముత్యం కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు

### - రాష్ట్ర అధ్యక్షులు ఉప్పునంతల బాలకృష్ణ

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాయి బ్రాహ్మణ జన జాగృతి ఆధ్వర్యంలో శనివారం నాడు సంఘం రాష్ట్ర కార్యాలయంలో భారతరత్న బీహార్ మాజీ ముఖ్య మంత్రి నాయి బ్రాహ్మణ ఆణిముత్యం కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమం ఉద్దేశించి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పునంతల బాలకృష్ణ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎదుగుతూ రెండ ు సార్లు సీఎం గా పని చేసి వెనుకబడిన వర్గాల వారికి ఒక మార్గ నిర్దేశం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కూడా ఎలాంటి అవినీతికి పాల్పడకుండా అత్యంత నిరాడంబరంగా జీవించారు అందుకే ప్రజలు ఆయనను జన్ నాయక్ ప్రజల నాయకుడు అని పిలుచుకున్నారు రాబోయే రోజుల్లో నాయి బ్రా హ్మణ కులస్తులు కార్పూరి ఠాకూర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన మార్గంలో పయనించాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## తలకొండపల్లి గ్రామంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**తలకొండపల్లి జనవరి24 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి గ్రామం లో రెడ్డి సంఘం సభ్యులు శనివారం సమావేశమయ్యారు.ఈ సమావేశంలో తలకొం డపల్లి గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా పో చారం రఘురాంరెడ్డి,ఉపాధ్యక్షులుగా కుడుముల రమణారెడ్డి,గౌరవ అధ్యక్షులుగా పోచారం చంద్రశేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా పోచారం గిరిందర్ రెడ్డి,సహాయ కా ర్యదర్శిగా దోమ ప్రభాకర్ రెడ్డి,కోశాధికారిగా దోమ రాంరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుక ున్నారు.నూతనంగా ఎన్నికయిన రెడ్డి సంఘం సభ్యులను తలకొండపల్లి మం డల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపా రు. నూ తనంగా ఎన్నికైనా తలకొండపల్లి గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు, ఉపా ధ్యక్షులు మాట్లాడుతూ ..తమపై నమ్మకంతో కట్టబెట్టిన ఈ పదవిని సద్వినియోగం చేసుకు ంటామని సంఘం కట్టుబాట్లకు కట్టుబడి ఉంటామని వారు తెలిపా రు.ఈ కార్య్రక్రమంలో రెడ్డి సంఘం నాయకులు ఆవంచ చెన్నకేశవరెడ్డి,దోమ మో హన్ రెడ్డి,ఆ వంచ రామ్మోహన్ రెడ్డి,ఆవంచ నర్సింహారెడ్డి,కోట్ల సురేందర్ రెడ్డి,కసిరెడ్డి పాండురంగారెడ్డి,దోమ రాంరెడ్డి,దోమ అంజిరెడ్డి,పోచారం సురేష్ రెడ్డి,దోమ రాఘవేందర్ రెడ్డి,దేశం కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉప్పల ట్రస్ట్ అధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులు పంపిణీ



**తలకొండపల్లి జనవరి24 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ ప్రాథమిక,ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉప్పల చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సహ కారంతో సమకూర్చిన స్పోర్ట్స్? డ్రస్సులను శనివారం గ్రామ సర్పంచ్ మాకం వీరేశ లింగం,ఆమనగల్ ఏఎంసి మాజీ చైర్మన్ ఎన్ శ్రీనివాస్ రెడ్డిలు విద్యార్థులకు అం దజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కల్వకుర్తి వ్యాప్తంగా ఉప్పల చారి టబుల్ ట్రస్ట్ చేస్తున్న ఉచిత సేవలను వారు అభినందించారు.ప్రభుత్వ బడుల బల ోపేతంకై విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రస్సులు పంపిణీ చేయడం పట్ల ఉప్పల వెం కటేష్ కు అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ ్య శ్రీని వాస్,పంచాయతీ వార్డు సభ్యులు దుగ్గాపురం శివుడు,గుద్దేటి విష్ణు,కాలురి మల్లయ్య,కంఠం శేఖర్,లావణ్య చంద్రకుమార్,గ్రామస్తులు కాలురి కృష్ణ, మ ల్లయ్య,గుమ్మకొండ మల్లారెడ్డి,కోడిగంటి వెంకటయ్య,కడారీ యాదయ్య,దేశం నరేష్ రెడ్డి,దేశం కరుణాకర్, డిగే రమేష్ తదితరులు ఉన్నారు.

## ధర్మ రక్షణ సభ విజయవంతం

### - సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బంగ్లాదేశ్ రోహింగ్యా ముస్లిం చొరబాటు దారులను వెం టనే అరెస్టు చేసి తిప్పి పంపిం చాలని అన్నారు రేపటి తరం భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమాజంలో ఐక్యత శాంతి ధర్మ పరిరక్షణ కాపా డుకోవాలని సర ూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అన్నారు బాలాపూర్ జాగో భాగ్యనగర్ధర్మాన్ని కాపాడే ందుకు బాలాపూర్?లో నడిచిన ఈ అడుగుఒక సభ కాదు... ఒక ఉద్యమం.భాగ్యనగరం నుంచి దేశమంతటికీ వెళ్లే స్పష్టమైన సందేశం ఇది.ధర్మం కాపాడ బడ ుతుంది.మన సంస్కృతి నిలబడు తుం ది.మన మూలాలు చెరిగిపో వు.బాలాపూర్?లో మొదలైన ఈ స్వరందేశవ్యాప్తంగా ప్రతిధ్వనించబోతో ందిఇది కేవలం ప్రారంభం మాత్రమే అని అన్నారు

# ఆర్టీసీ డ్రైవర్లు ఎలాంటి ఒత్తుడ్లకు లోన్ కాకుండా విధులు నిర్వహించాలి

**- ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కల్పించిన డిసిపి వీరన్న, ఏసిపి గిరి ప్రసాద్**



**కూకట్ పల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి) :** జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం కూకట్ పల్లి డిపో ను కూకట్ పల్లి డీసీపీ వీరన్న, బాలానగర్ ఏసీపీ గిరి ప్రసాద్, ఎం.వి శ్రీను బాబు ముఖ్య అతిథులుగా హాజరై డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ ను ఉద్దేశించి భద్రతా పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు తమ విధుల పట్ల శ్రద్ధతో, ఆరోగ్యకరంగా ఉంటూ ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా సెల్ ఫోన్ డ్రై వింగ్, డ్రంక్ ఎండ్ డ్రైవింగ్ దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం డిపో మేనేజర్ డి హరి మాట్లాడుతూ కూకట్ పల్లి డిపోలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్రమాదాల సంఖ్య తగ్గిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రవాదాల సంఖ్య జీరో కావాలని సూచించారు. డీసీపీ వీరన్న భద్రతా సూక్తి ప్రతిజ్ఞను డిపో ఉద్యోగులతో చేపించారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు డ్రైవర్లు కే కే.నరిసంగరావుకు రూ. 2000, ఎం.అంజయ్య కు రూ. 1750, కే. వెంకటేశ్వర్లు కు రూ.1500 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆరెం అపర్ణ కళా్యణి, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీలత, మెకానికల్ ఇంజనీరింగ్ బాలరాజ్, వెల్ఫేర్ కమిటీ మెంబర్లు లక్ష్మీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు నంది అవార్డు అందుకున్న ప్రముఖ గాయకులు బాసారం భీమ్ రావు

**బాసారం భీమ్ రావు గానం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది**

**సంగీత రంగంలో భీమ్ రావు చేసిన సేవలు మరువలేనివి**

**చింతకుంట రామ్ మాణిక్యరావు**



**కూకట్ పల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి) :** సంగీతం రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న కూకట్ పల్లికి చెందిన ప్రముఖ గాయకుడు బాసారం భీమ్ రావు ప్రతిష్టాత్మకమైన బంగారు నంది అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కళా రంగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రొఫెషనల్ సింగర్, మెలోడి క్వీన్ ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ యన్. ఇందిర ఆధ్వర్యంలో శోభన్ బాబు టాలెంటెడ్ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా, చింతకుంట రామ్ మాణిక్యరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిభావంతులైన కళాకారులను సత్కరించారు. ప్రముఖ గాయకుడు బాసారం భీమ్ రావుకి బంగారు నంది అవార్డు--2026ను ప్రదానం చేసి సత్కరించారు. హిమాయత్ నగర్ లోని అలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియం వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో సం గీత రంగంలో భీమ్ రావు చేసిన విశిష్ట సేవలను గుర్తించి అవార్డు అందజేశారు. వారి గానం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని అనేక వేదికలపై ప్రశంసలు అ ందుకుంటున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శోభన్ బాబు పేరుతో ప్రతిభావంతులను సత్కరించడం గర్వకారణమని తెలిపారు. కళాకారులకు ఇటువంటి గుర్తింపులు మరింత ఉత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ చంద్రమౌళి, అనురాధా దేవి, నేరెళ్ల మాల్యాద్రి, అంజని కుమారి, యా మిని, శంకర్ నారాయణ, అల్లూరి విల్సన్ పలువురు ప్రముఖ కళాకారులు, సంగీత ప్రేమికులు, సాహితీవేత్తలు ముఖ్య అతిథులుగా హాజరై భీమ్ రావుని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జంగారెడ్డిపల్లిలో ఘనంగా చెన్నకేశవస్వామి కల్యాణం

**- అందరినీ ఆకట్టుకున్న స్వామి కల్యాణ మహోత్సవం**

**- తిలకించి పులకించిన భక్తజనం...**



**తలకొండపల్లి జనవరి24 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ భూదేవి సహిత లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.మొట్టమొదటి సారిగా స్వామి వారి కళ్యాణం గ్రామంలో ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు శనివారం హర్షం వ్యక్తం చేసారు.గ్రామ పెద్దలు,నాయకులు అందరూ తోచినంత సహాయం అందజేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.ప్రతి సంవత్సరం ఇలాగే కలిసికట్టుగా ఉండి మరింత గొప్పగా స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని గ్రామ యువకులు ,నాయకులు తెలియజేసారు.కళ్యాణం మహోత్స వంలో అమ్మవార్ల తరుపున తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,స్వామివారి తరపున ఎన్నం యాదమ్మ మోహన్ రెడ్డి కూర్చుని స్వామి వారి కళ్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నులపండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసుల మల్లేష్,ఉప సర్పంచ్ ఎన్నం మంజుల వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు శ్రీశైలం,శేఖర్,మనోహ ర్,రజిత రమేష్,పావని కృష్ణయ్య,లక్ష్మమ్మ కృష్ణయ్య, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, యాదయ్య గౌడ్ పెద్దలు తిరుపతి,వెంకట్ రెడ్డి,శేఖర్ రెడ్డి,రఘురాములు గౌడ్,చెన్నయ్య మరియు చెన్నకేశవ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ శక్తుల కోసం రైతుల భూములు లాక్కోవద్దు

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి యాదయ్య**

**- మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం**

**- ఫ్యూచర్ సిటీకి కౌలు రైతుల భూములు తీసుకోవద్దు**

**- ప్రభుత్వ ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్**

**- భూములు నమ్ముకున్న రైతుల నోట్లో మట్టి కొడతారా**

**- 27న రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ భూముల పర్యవేక్షణ**



**యాచారం, జనవరి 24 (ప్రజాజ్యోతి):** రక్షిత కౌలు రైతులు ఏళ్ల తరబడిగా సాగు చేస్తున్న 14 వందల ఎకరాల భూములను ఫ్యూచర్ సిటీకి తీసుకోవాలన్న ప్రభుత్వ ప్రతిపాదనలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. సింగారం రెవెన్యూ పరిధిలోని నందివనపర్తి, తాడిపర్తి, కురుమిద్ద గ్రామాల్లో రక్షిత కౌలు రైతులు తరతరాలుగా భూమిని సేద్యం చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఎండోమెంట్ అధికారులు, భూ చట్టం రాకముందే టెనెంట్ సర్టిఫికెట్ 37 (ఏ) ఇచ్చారని 38 (ఈ) టెనెంట్ సర్టిఫికెట్ ఇవ్వకుండా రైతుల్ని మోసం చేశారని చెప్పారు. భూముల్ని ఓంకారేశ్వర స్వామి దేవాలయం పేరున నమోదు చేసి రైతుల్ని దగా చేశారని చెప్పారు. పట్టాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూనే ఉందన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కార్పొరేట్ శక్తుల కొమ్ము కాసేందుకు రైతుల్ని మోసం చేయవద్దని భూముల్ని నమ్ముకున్న రైతుల నోట్లో మట్టి కొడతారా.? అని ప్రశ్నిస్తూనే రైతుల నోట్లో మట్టి కొట్టి అభివృద్ధి చేయడం ఇదేనా అని మండిపడ్డారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు సిపిఎం పార్టీ పోరాటాలకు సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 27న రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రైతుల భూముల్ని పర్యవేక్షించనున్నారని రైతులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఏపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య, మండల నాయకులు చందు తావు నాయక్ జగన్, లాజర్, విప్లవ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-మల్కీజుగుడలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన**

**- ఇళ్లను పరిశీలించిన సర్పంచ్ శంకర్, ఎంపీడీవో రాధారాణి**



**యాచారం, జనవరి 24 (ప్రజాజ్యోతి):** మల్కీజుగుడలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతితోపాటు నర్సరీని శనివారం ఎంపీడీవో రాధారాణి, సర్పంచ్ దేరంగుల శంకర్ పరిశీలించారు. లబ్ధిదారులు ఎలాంటి జాప్యం వహించకుండా ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్ర మాణాలు పాటించి నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యవేక్షిస్తూ పనుల నాణ్యతను ప రిశీలి ంచాలన్నారు. పనుల్లో జాప్యం జరగకుండా పంచాయతీ కార్యదర్శులు లబ్ధి దారులకు అవగాహన కల్పిస్తూ పనులు వేగవంతం చేసేలా చూ డాలన్నారు. వివిధ దశల్లో పూ ర్తయిన ఇళ్ళ నిర్మాణాలకు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా ఎప్పటికప్పు డు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలి ంచా రు. మొక్కల పెంపకానికి పాలిథిన్ కవర్లలో మట్టిని నింపే ప్రక్రియను సత్వరమే చేప ట్టాలన్నారు. రానున్న ఎండాకాలం దృష్ట్యా క్రమం తప్పకుండా మొక్కలు ఎదు గుద లను నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉండాలని సూచించారు. పరిశీలనలో ఎంపీఓ శ్రీలత తదితరులు ఉన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రంగారెడ్డిలో 'మై భారత్' పాదయాత్ర--సైకిల్ ర్యాలీ




**రంగారెడ్డి:** భారత ఎన్నికల సంఘం స్థాపనను స్మరించుకుంటూ, పౌరుల్లో---ప్రత్యేకించి యువత మరియు తొలిసారి ఓటర్లలో---ఓటు హక్కుపై అవగాహన, ప్రజాస్వామ్య విలువలు, నైతికత మరియు చురుకైన ఎన్నికల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా మై భారత్--తెలంగాణ ఆధ్వర్యంలో, రాష్ట్ర కార్యాలయం మరియు జిల్లా కార్యాలయం సమన్వయంతో రంగారెడ్డి జిల్లాలో 2026 జనవరి 25న "తెలంగాణ రాష్ట్ర జాతీయ ఓటర్ల దినోత్సవ పాదయాత్ర / ఆదివారాలు సైకిల్ -- 2026" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలిసారి ఓటర్లను సత్కరించడం, ఓటర్ల ప్రతిజ్ఞా కార్యక్రమం, ప్రముఖ ప్రజాప్రతినిధులచే పాదయాత్రకు జెండా ఊపి ప్రారంభించడం, ఓటరు అవగాహనను విస్తరించేందుకు సైక్లింగ్ కార్యక్రమాలు, డిజిటల్ ఔట్రీచ్ మరియు విస్తృత

# బుల్లెట్ వాహనాల చోరీ ముఠా గుట్టు రట్టు

**- ఇద్దరి నిందితుల అరెస్టు, పరారీలో మరో ఇద్దరు**

**మీడియాతో వివరాలు వెల్లడించిన ఏసీపి శంకర్ రెడ్డి**



**మేడ్చల్ జనవరి 24 (ప్రజాజ్యోతి):** ఏడాది కాలంగా కొనసాగుతున్న వాహన దొంగతనాలకుమేడ్చల్ పోలీసులు చెక్ పెట్టారు. బుల్లెట్, పల్సర్ వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను మేడ్చల్ పోలీసులు పట్టుకున్నారు. శనివారం మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఏసిపి శంకర్ రెడ్డి మీడియాకు వివరాలను వెల్లడించారు. గత ఏడాది కాలంగా మేడ్చల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరుగుతున్న వాహన దొంగతనాలపై ప్రత్యేక నిఘా పెట్టి నిందితులను శనివారం ఉదయం కేఎల్ఆర్ వెంచర్ లో అదుపులోకి తీసుకున్నామనాన్నారు. ఈ ఘటనలో 13 బుల్లెట్ బైక్?లు 5 పల్సర్ బైక్?లు స్వాధీనం చేసుకున్నట్లు ఎసిపి శంకర్ రెడ్డి తెలిపారు .స్వాధీనం చేసుకున్న వాహనాల విలువ దాదాపు రూ.50 లక్షల సొత్తును రికవరీ చేశారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టు వారిలో అశోక్ చిన్నశంకరంపేట, మెదక్ జిల్లా సల్మాన్ రాయచూర్, కర్ణాటక రాష్ట్రం చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. దొంగతనాల వెనుక పనిచేస్తున్న ముఠాపై మరింత విచారణ చేపడుతున్నట్లు మేడ్చల్ ఎసిపి శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మేడ్చల్ సీఐ సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎస్ ఐలు నవీన్, మన్మథ రావు, అనిత, కానిస్టేబుల్ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవస్వామి స్వామి కల్యాణం....కమనీయం

**- స్వామి కళ్యాణాన్ని తిలకించి పులకించిన భక్తజనం**
**- ముఖ్య అతిథులుగా హాజరైన ఫుడ్ కమిషన్ చైర్మన్ గొలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్.**

**తలకొండపల్లి జనవరి24 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవస్వామి స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా శనివారం ఆలయ నిర్వహకులు నిర్వహించారు. ఉదయం శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరి ంచారు. అనంతరం గ్రామంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను వేద పండితులు ,మేళతాళాల మధ్య ఊరేగింపు చేసి స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవానికి తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన అమృతం భాగ్యలక్ష్మి ప్రకాష్ దంపతులు కూర్చుని వేద పండితులు మహేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామి కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాద వ్,గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ తో పాటు మరి కొంతమంది ముఖ్య అతిథులు హాజరయ్యారు. స్వామి కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అమృతం భా గ్యలక్ష్మి ప్రకాష్ దంపతులు అన్నదాన కార్యక్రమం ఎర్పాటు చేసారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూలపల్లి యాదయ్య,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,ఏంఏంసి మార్కెట్ డైరెక్టర్ అజీమ్,వార్డు సభ్యులు తుమ్మనరసింహ,తుమ్మ ప్రేమలత నరసింహ,అంజయ్య,ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లేష్,ప్రధాన కార్యదర్శి తుమ్మ నరసింహ,ఆలయ కమిటీ సభ్యులు బండి పాండు,పాపయ్య,బ్యాగరి రాములు,కృష్ణయ్య,రాములు,నరసింహ,కట్టుమళ్ళ నరసింహ,నాయకులు విట్టల్,







# రూ.17 లక్షల విలువైన 64 మొబైల్ ఫోన్లు రికవరీ



**శేరిలింగంపల్లి, జనవరి 24 (ప్రజాజ్యోతి):** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన రూ.17 లక్షల విలువైన 64 మొబైల్ ఫోన్లను పోలీసులు విజయవంతంగా గుర్తించి, పేట్ బషీరాబాద్ పీఎస్ లో ఈరోజు వాటిని సంబంధిత యజమానులకు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ..ఫిర్యాదుల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మొబైల్ ఫోన్లను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మొబైల్ ఫోన్ పోయిన వారు వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సీఈఐఆర్ పోర్టల్ లో తమ మొబైల్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఏసీపీ వెంట పేట్ బషీరాబాద్ పీఎస్ ఎస్ హెచ్ వో కె. విజయ వర్ధన్, డీఐ డి. అజయ్ కుమార్, డీఎస్ ఐ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

# టీవోలీ చౌరస్తాలో అక్రమ షెడ్లు కూల్చివేత

**రక్షణ శాఖ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు**

**: సీఈవో అరవింద్ కుమార్ ద్వివేది**



**బోయిన్ పల్లి, జనవరి 24. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని టీవోలీ చౌరస్తాలో రక్షణ శాఖ యాజమాన్య హక్కులు కలిగి ఉన్న బీ--3 బంగ్లా నెంబర్ 221బి లో అక్రమంగా ఏర్పాటు చేసిన భారీ షెడ్లను కంటోన్మెంట్ అధికారులు శనివారం కూల్చివేశారు. కంటోన్మెంట్ బోర్డు సీఈవో అరవింద్ కుమార్ ద్వివేది ఆదేశాల మేరకు ఈ కూల్చివేత కార్యక్రమాన్ని చేపట్టారు. రక్షణ శాఖకు చెందిన భూముల్లో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా రక్షణ శాఖ స్థలాలపై అక్రమ ఆక్రమణలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, చట్టపరమైన చర్యలు కొనసాగిస్తామని కంటోన్మెంట్ అధికారులు స్పష్టం చేశారు.

# ప్రాథమిక స్థాయి నుంచే ఉన్నతంగా చదవాలి

**సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్**

**విద్యార్థులకు టైలు, బ్యాడ్జీలు, బెల్టుల అందజేత**



**యాచారం, జనవరి 24 (ప్రజాజ్యోతి):** గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో మేడిపల్లి నక్కర్తలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ విద్యార్థులకు టైలు, బ్యాడ్జీలు, బెల్టులు పంపిణీ చేశారు. టైలు, బ్యా డ్జీలు, బెల్టులు ధరించడంతో విద్యార్థులంతా ఏకరూపత కలిగి ఉండడంతో పాటు వారిలో క్రమశిక్షణ, ఐక్యతను, ఏకతను, ఏకాగ్రతను పెంపొందిస్తాయనా ్న రు. పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల కోసం ఏ అవసరం వచ్చిన తన దృష్టికి తీ సుకొస్తే సహకారం అందించడంలో ముందుంటామన్నారు. ప్రాథమిక విద్య ప్రగ˘తికి నాంది అని ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు ఉన్నతంగా చ దవాలని కోరా రు. తల్లిదండ్రులు, టీచర్లు గర్వపడేలా విద్యార్థులు ఉన్నతంగా చది వి సామాజికంగా ఆర్థికంగా ఎదగాలన్నారు. ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, మాజీ స˘ర్పంచ్ బాల్రాజ్ గౌ డ్, ఏవిజి ఫౌండేషన్ చైర్మన్ ఆడాల గణేష్, జంగారెడ్డి హెచ్ఎం శ్రీనివాస్, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పతనం ఖాయం

**- మాజీమంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి**

**- సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి దూత మల్లేష్**

**- బిఆర్ఎస్ లో చేరిన సీనియర్ జర్నలిస్ట్ కడమంచి ఆనంద్**







**చేవెళ్ల జనవరి 24(ప్రజా జ్యోతి):**మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ చేవెళ్లలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో ఊరెళ్ల వార్డులో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 1 వ వార్డు మొండివాగుకు చెందిన కీలక కాంగ్రెస్ నాయకుడు దూత మల్లేష్, ఊరెళ్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు బండ్ల శ్రీనివాస్ తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్ర నగర్ ఇన్?చార్జి పట్లోల్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో వారు గులాబీ కండువా కప్పుకున్నారు. దూత మల్లేష్?తో పాటు ఆయన అనుచరులు సుమారు 100 మంది బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే చేవెళ్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కడమంచి ఆనంద్ బిఆర్ఎస్ పార్టీలో సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరారు. ఈ సదర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభం అవుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో లేరని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ప్రజలంతా మరోసారి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రానున్న చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకొని చేవెళ్ల చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 18 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా దూత మల్లేష్ మాట్లాడుతూ..రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 1 వ వార్డుతో పాటు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఎన్ని కలకు ముందే ఇది గెలుపు సంకేతమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణా రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఇన్?చార్జి దేశమల్ల ఆంజనేయులు, పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, బ్యాగరి నర్సింలు, చాకలి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, బిఆర్ఎస్ ఉద్యమ నాయకుడు చందు, చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఊరడి నర్సింలు, గోనె కరుణాకర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, దండు సత్యం, మిట్ట వెంకట రంగారెడ్డి, రమేష్, ఖలీల్, తలారి యాదయ్య, ప్రవీణ్, రాజు, సునిగంటి విట్టలయ్య, రమేష్ పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన కార్యక్రమము

**-ఘనంగా నిర్వహించిన తాడిబోయిన రామస్వామి**




**శేరిలింగంపల్లి, జనవరి 24 (ప్రజాజ్యోతి):** బిహెచ్ఇఎల్ టౌన్షిప్ లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత అధ్యక్షత వహించారు. అలాగే ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ (విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్) విచ్చేసి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...భారత ఎన్నికల కమీషను స్వతంత్ర భారత దేశంలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతముగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేసిన సంస్థ. 1950 జనవరి 25న ఏర్పాటు చేయబడిన ఈ కమీషను సుప్రీంకోర్టు వలెనే రాజ్యాంగం ఏర్పరచిన స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యవస్థ. ఇది ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఉండదు. దేశంలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రప తి,లోక్ సభ, రాజ్యసభ, రాష్ట్రాల శాసనసభలు, శాసనమండళ్ళకు జరిగే ఎన్నిక లను ఈ కమీషన్ నిర్వహిస్తుంది. వీటి ఎన్నికల నిర్వహణలో పర్యవేక్షణ, మార్గనిర్దేశకత్వం,నియంత్రణ చేయ వలసిన బాధ్యతలను రాజ్యాంగం కమీషనుపై ఉంచింది. ఎన్నికల కమీషను అధినేతను ప్రధాన ఎన్నికల కమీషనరు అంటారు .తొలినాళ్ళలో ఒక కమీషనరు ఉండే వారు. 1993 అక్టోబరు 1వ తేదీ నుండి మరొక యిద్దరిని ఎన్నికల కమీషనర్లు నియమించారు. ఈ ముగ్గురు సభ్యులు కమీషను బాధ్యతలు నిర్వహిస్తూ ఉంటారు. ప్రధాన ఎన్నికల కమీషనరును ఎన్నికల కమీషనర్లను రాష్ట్రపతి నియమిస్తారు. వీరి పదవీకాలం ఆరు సంవత్సరములు లేదా ఆ వ్యక్తికి 65 సంవత్సరముల వయసు వచ్చే వరకు ఏది ముందయితే అది వర్తిస్తుంది. ఈ ముగ్గురు కమీషనర్లతో పాటు ఢిల్లీ లోని కమీషను కార్యాలయంలో కొంతమంది డిప్యూటీ కమీషనర్లు, 300 మంది అధికారులు యితర సిబ్బంది ఉంటారు. రాష్ట్ర ఎన్నికల కమీషను రాష్ట్రంలోని గ్రామీణ,పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాటు చేయబడినాయి. జాతీయ ఎన్నికల కమీషనుకు ఉన్న అన్ని అధికారాలు రాష్ట్ర ఎన్నికల కమీషనుకు కూడా ఉంటాయి. రాష్ట్రాలలో ప్రధాన ఎన్నికల కమీషనరుచే నియమి ఓంపబడే ముఖ్య ఎన్నికల అధికారి కొందరు సహాయక సిబ్బంది ఉంటారు. ఎన్నికల సమయంలో మాత్రము ఎన్నికల నిర్వహణలో పాల్గొనే 50 లక్షలకు పైచిలుకు సిబ్బంది యావత్తు తాత్కాలికంగా ఎన్నికలు ముగిసే వరకు కమీషను అదుపాజ్ఞలలో పనిచేస్తారు. పౌరులందరు కూడా తమ ఓటుహక్కును ఎటువంటి ప్రలోభాలకు, తాయిలాలకు, బెదిరింపులకు లొంగకుండా నీతి, నిజాయితీ, సేవాగుణం, నిబద్ధత కలిగిన మంచి అభ్యర్థులను ఎన్నుకొని ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి ఓటరు మహాశయులందరు ఓటింగులో పాల్గొనాలి" అని తెలిపారు. "పోటీ చేసే అభ్యర్థులందరు ఓటరుకు నచ్చని యెడల ఎలక్షను కమీషను వారు నోటా ను వినియోగించుకోవడం ద్వారా తమ అభిప్రాయాన్ని తెలియజేసే సౌకర్యం కలిగించారు. ముఖ్యంగా 18 సంవత్సరములు నిండిన యువత ఫార్మ్ నెంబర్ 6ను నింపి ఓటరుగా నమోదు చేసుకొని ఓటింగ్ లో పాల్గొని మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ఈరోజే నిర్వహించడానికి కారణం ఈరోజు ఎన్నికల కమీషను ఆవిర్భావ దినోత్సవము కావడమే అని అన్నారు. ఈ సందర్భంగా అందరిచేతా 'ఓటుహక్కును పొందుతామని మరియు నుఓటింగులో పాల్గొని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మంచి అభ్యర్థులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అభిజిత్, అధ్యాపకులు డాక్టర్ అనురాధ, ప్రజ్వల, జనార్దన్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఫోన్ టాపింగ్ ఆరోపణలపై కేటీఆర్ సమాధానం చెప్పాలి

**- కాంగ్రెస్ విద్యార్థి విభాగం జాతీయ నాయకుడు కేరెల్లి కరుణాకర్ రెడ్డి**



**చేవెళ్ల, జనవరి 24 (ప్రజా జ్యోతి):** ఫోన్ టాపింగ్ ఆరోపణలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ విద్యార్థి విభాగం జాతీయ నాయకుడు కేరెల్లి కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ టెక్నాలజీ పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఫోన్ టాపింగ్ చేసి అ క్రమాలకు పాల్ప డిన కేటీఆర్ సత్య హరిశ్చంద్రుడిలా మాట్లాడటం సరికాదని, పై గా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బ ద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ఈ వ్యవహారంపై కవిత చేసిన ఆరోపణలకు కేటీఆర్, హరీష్ రా వులు స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.

# చందానగర్‌లో పార్కింగ్ లేని విజయ నర్సింగ్ హోమ్

**- కాలనీ వాసులకు తలనొప్పిగా మారిన ఆసుపత్రి**



**శేరిలింగంపల్లి, జనవరి 24 (ప్రజాజ్యోతి):**శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్ పరిధిలోని ప్రముఖ విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రి స్థానిక కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులకు కారణంగా మారింది. రోజుకు 100 మందికి పైగా ఓపీ పేషెంట్లు ఆసుపత్రికి వస్తుండగా, సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల చుట్టుపక్కల కాల నీల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నా రు. మాధవ బృందావనం అపార్ట్మెంట్స్?తో పాటు ఫ్రెండ్స్ కాలనీ,రాజేందర్ రెడ్డి నగర్,అర్జున్ రెడ్డి కాలనీ, గిరిజ మార్వెల్స్ అపార్ట్మె ంట్స్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు,ఆసుపత్రికి వచ్చే వాహనాల కారణంగా రోజూ రోడ్లపై ట్రాఫిక్ జామ్,నడిచే వారికి ప్రమాదాలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. చికిత్స పేరు తో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యం, కనీసం పార్కింగ్ స్థలం కూడా లేకుండా ఆసుపత్రిని నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యావంతులమని చెప్పుకునే ఆసుపత్రి యాజమాన్యం ప్రజల ఇబ్బందులపై నిర్ల క్ష్యం చూపడం వారి సంస్కారానికి నిదర్శనమా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారిపై ఆసుపత్రికి వచ్చే వాహనాలు అడ్డంగా నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రమాదాలకు కూడా అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై జిహెచ్ఎంసి అధికారులు, మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పార్కింగ్ సదుపాయం లేకుండా నడుస్తున్న విజయ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలో అన్న ప్రసాద వితరణ





**శామీర్ పేట్, జనవరి 25,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి గ్రామంలోని శ్రీ విష్ణు శివాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు. శనివారం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కటికెల వైద్యనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు అన్న దానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యనాథ్ మాట్లాడుతూ అన్నదానం మహా ప్రసాదమని,అన్నదానం చేయడం ద్వారా ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు.ఎన్ని దానాలు చేసినా కడుపు నింపే అన్నదానంకు ఏది సరితూగదన్నారు.దాత కటికెల వైద్యానాథ్ ను ఆలయ కమిటీ ప్రత్యేకంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తొడ్పాటు అందించాలని ఆయనను ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, జగన్నాథం,పట్ట బాల్ నర్సింహా, నల్ల ప్రభాకర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,వీరేశం సేట్, బస్వరెడ్డి, రవీందర్ గౌడ్, ఆకుల నాగేష్,తునికి వెంకటేష్,లక్ష్మణ్, ప్రవీణ్ యాదవ్, జయాల పాండు,గ్రామస్తులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

### - గ్రామస్థులు సహకరించాలి

### - సర్పంచ్ జంగం బసమ్మ సంగయ్య



**కోటపల్లి, జనవరి 24(ప్రజాజ్యోతి)** కోటపల్లి మండల కేంద్రం సర్పంచ్ జంగం బసమ్మ సంగయ్య గ్రామ అభివృద్ధిలో భాగంగా నేడు విద్యుత్ స్త భాలకు బల్బ్ లు పెడుతున్న సందర్భంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరగుతుంది కావున గ్రామ అభివృద్ధి కొరకు ఈ యొక్క విద్యుత్ స్వల్ప అంతరాయం దీనికి గ్రామ స్థులంతా సహకరించాలని తెలియజేశారు.

## మహిళ మృతదేహం లభ్యం

### -ఆధార్ కార్డు ఆధారంగా

### పగిడిపల్లి బందెమ్మ గా గుర్తింపు



**పెద్దేముల్ జనవరి 24 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామ సమీపంలోని ఓ ముళ్ళ పొదల్లో మహిళ మహిళ మృతదేహం ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పెద్దేముల్ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి చెప్పారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం అనుమన స్పందనంగా పడి ఉన్న మహిళ మృతదేవాన్ని పరిశీలించగా ఆ మృతదేహం వద్ద కలిగి ఉన్న ఆధార్ కార్డుతో యాలాల పగిడిపల్లి బందెమ్మ గా గుర్తించినట్టు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# ఆపరేషన్ స్మైల్ లో భాగంగా ఇటుక బట్టీల యజమానులతో అవగాహన సమావేశం



**పరిగి, జనవరి 24 (ప్రజాజ్యోతి):** ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ పరిధిలోని పరిగి పోలీస్ స్టేషన్ లో శనివారం ఇటుక బట్టీల యజమానులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనర్ బాలబాలికలను పనిలో పెట్టుకోవడం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన చర్యలు, బాలల హక్కుల పరిరక్షణ అంశాలపై పోలీస్ అధికారులు యజమానులకు అవగాహన కల్పించారు. బాల కార్మిక వ్యవస్థ సమాజంపై కలిగించే దుష్పరిణామాలను వివరించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ ఎస్పీ బి ఆర్ నాయక్ మాట్లాడుతూ, బాలలను పనిలో పెట్టుకోవడం నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లల భవిష్యత్తును కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.అలాగే పరిగి ఎస్?డీపీఓ, పరిగి సీఐ, కొడంగల్ సీఐతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొని తమ తమ సందేశాలను అందించారు. చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాలు, సహాయ సేవలపై వివరించారు.బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ఇటుక బట్టి యజమానులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఇటువంటి సమావేశాలు సమాజంలో మార్పుకు దోహదపడతాయని తెలిపారు.

# స్పీకర్ నోటీసులపై లీగల్‌గా ముందుకెళ్తాం

### - అవినీతి బయటపడకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

### - డాక్టర్ మెతుకు ఆనంద్




**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 24 (ప్రజా జ్యోతి):** స్పీకర్ జారీ చేసిన నోటీసులపై లీగల్?గా ప్రొసీడ్ అవుతామని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు. శనివారం వికారాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ, అవినీతి బయటపడకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో, జిల్లాలో, నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టే బాధ్యత తమదేనని అన్నారు. ఉడుత ఊపులకు తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని, ఇంతకు రెండింతలు బలంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. తమపై చేసిన వ్యాఖ్యలన్నీ రికార్డుల్లో ఉన్నాయని, వాటిపై కూడా తగిన సమయంలో స్పందిస్తామని తెలిపారు. స్పీకర్ కుటుంబ సభ్యుల కోసం వికారాబాద్ టౌన్ లో రిజర్వేషన్లు చేయించుకున్నారనే ఆరోపణలు బయట వినిపిస్తున్నాయని, దీనిపై స్పీకర్ స్వయంగా స్పష్టత ఇవ్వాలని అడగడం తప్పా అని ప్రశ్నించారు. పట్టణంలో రిజర్వేషన్లను అతలాకుతలం చేయడం వల్ల అన్ని పార్టీల సీనియర్ నాయకులు ఎక్కడ నిలవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఇంత చిన్న విషయానికే నోటీసులు పంపించడం సరైందా అని వికారాబాద్ నాయకులు, ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ లెక్కన ఎన్ని వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ పార్టీకి చెల్లించాలో స్పీకరే ఆలోచించుకోవాలని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక అంశాలు బయటకు తేవాల్సి ఉందని, ఆధారాలతో అన్నింటినీ నిరూపిస్తామని చెప్పారు. డొంక కదిలిందని, కొండ కదిలించే వరకు వెనక్కి వెళ్లేది లేదని, అవినీతి పూర్తిగా బయటపడే వరకు తాము ఊరుకోమని డాక్టర్ మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు.

# పెండింగ్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 24(ప్రజా జ్యోతి):** జిల్లాలో ఇప్పటికే మంజూరై వివిధ దశల్లో పెండింగ్?లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్?లోని వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి మండలాల ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీ భవనాలు, అంగనవాడీ భవనాలు, గ్రామ సంఘ భవనాలు, మండల సమాఖ్య భవనాలు, గోదాములు, పాఠశాలల కాంపౌండ్ వాల్స్, వర్క్ షెడ్స్ వంటి నిర్మాణ పనుల్లో ఇప్పటికే ప్రారంభమై ఇంకా పూర్తి కాని పనులను తక్షణమే పూర్తిచేసి ఎఫ్ టీఓలు జనరేట్ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు లక్ష్యాలను నిర్దేశించుకుని నాణ్యతతో పనులు పూర్తి చేసి పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. నిర్దేశించిన గడువులోపు లక్ష్యాలను సాధించాలని అధికారులకు స్పష్టం చేశారు. గ్రామ సంఘ స్థాయిలో స్వయం సహాయక సంఘాల ద్వారా వసూలైన నిధులను దుర్వినియోగం చేసిన గ్రామ సంఘ సహాయకులు, పాలకవర్గ సభ్యులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్డీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, అడిషనల్ డీఆర్డీఓ నర్సిములు, ఎంపీడీవోలు, ఏఈలు, ఏపీఎంలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందని నిరుపేదలకు లబ్ధి చేకూర్చాలి

### -- సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 24(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలో తెలంగాణ ఇన్?క్లూజివ్ లైవ్లీహుడ్ ప్రోగ్రామ్ కింద గుర్తించిన 1204 కడు నిరుపేద కుటుంబాలకు ఇప్పటివరకు అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని సెర్ఫ్ సీఈవో దివ్యా దేవరాజన్ సూచించారు. నారాయణపేట, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె, కొడంగల్ మండలంలో ఇంకా కొంతమందికి ఆధార్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లేవని, ఆయా పథకాలను త్వరితగతిన అందజేయాలని ఆదేశించారు. వికారాబాద్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, కొడంగల్ మండలంలోని 18 గ్రామాల నుంచి ఎంపిక చేసిన నిరుపేద కుటుంబాలకు అవసరమైన అన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, ండీఆర్డీఓ శ్రీనివాస్, నర్సింహులు, కోఆర్డినేటర్ రవి, ఈడీఎం మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ పడవద్దు

### - వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 24(ప్రజా జ్యోతి):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండరాదని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని, పెండింగ్ కేసులను త్వరిత గతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హత్యలు, దొంగతనాలు వంటి తీవ్రమైన నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేసి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పక్కా ఆధారాలతో చార్జ్ షీట్లు దాఖలు చేయాలని సూచించారు. మహిళలు,చిన్నారులు, వృద్ధుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, రాత్రి పెట్రోలింగ్ పెంచడంతో పాటు పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గంజాయి, అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయా లని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్?తో పాటు డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్?ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి జనవరి 24(ప్రజా జ్యోతి):**జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ కొత్తగాడి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ అండ్ కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ, విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. విజయం సాధించాలంటే ప్రతిభతో పాటు ఆత్మవిశ్వాసం, పట్టుదల, నిరంతర కృషి అవసరమని పేర్కొన్నారు. విద్యే అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి బాలిక స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. బాలికలు, మహిళల భద్రత కోసం జిల్లాలో షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ చేయాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ అధికారులు, కళాజాత బృందం బాల్య వివాహాలు, మహిళా భద్రత చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బట్టీ విధానానికి స్వస్తి -- ఆలోచనాత్మక విద్యకు ప్రాధాన్యం

### - టీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి మనోహర్

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 24(ప్రజా జ్యోతి):**నూతన విద్యా విధానం ద్వారా బట్టీ విధానాన్ని పూర్తిగా విడనాడి, విద్యార్థుల్లో ఆలోచన శక్తిని పెంపొందించే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలంగాణ లెక్చరర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మురళి మనోహర్ తెలిపారు. శనివారం నిర్వహించిన టీ ఎల్ ఎఫ్ 2026 సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన విద్యా విధానం వల్ల ప్రజల్లో ఆలోచన శక్తి, సృజనాత్మకత క్రమంగా తగ్గిపోయి, బానిసత్వ భావనకు దారి తీసిందని ఆయన పేర్కొన్నారు. పరభాషల పట్ల ఉన్న అతిమోహాన్ని విడనాడి, మాతృభాష పట్ల గౌరవం, అభిమానం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మాతృభాషలో విద్యను అభ్యసించి చినప్పుడే వ్యక్తి మేధో, మానసిక వికాసం సంపూర్ణంగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేయగా, అనంతరం 2026 సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎల్ఎఫ్ గౌరవ సలహాదారు సోమన్న, టీజేపీసీ మాజీ జిల్లా అధ్యక్షులు కే. శ్రీనివాస్, టిఎల్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్దేశ్వర్, రాష్ట్ర నేతలు నాగయ్య, యాదయ్య, జిల్లా సలహాదారు రామచందర్, జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, పట్టణ కమిటీ కార్యవర్గ సభ్యులు, వివిధ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహించుకుంటాం

### - గోగ్యనాయక్ తాండ సర్పంచ్ భాస్కర్ నాయక్

**చౌడాపూర్ మండల్ (ప్రజా జోతి)** జనవరి 24 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని గోగ్య నాయక్ తండాలో గ్రామ సర్పంచ్ భాస్కర్ నాయక్,గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజు గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భాస్కర్ నాయక్,ఉపసర్పంచ్,వార్డు మెంబర్లు గ్రామ అభివృద్ధి గురించి చర్చించుకొని గ్రామాన్ని పలు విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించడానికి అందరం కలిసి కృషి చేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని గ్రామ సభలో నిర్ణయించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ నాయక్ మాట్లాడు తూ...తాండ ఆడబిడ్డల అక్క చెల్లెల పెళ్లిళ్లకు తన వంతు సహాయంగా ప్రతి ఒక్కరి పెళ్లికి ఒక 1 క్వింటాల్ బియ్యం అదేవిధంగా 15 కేజీల ఆయిల్ అందిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.



# పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్

### -గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా
### -గ్రామ సర్పంచ్ శరణ్



**తాండూరు జనవరి 24 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం జినుగుర్తి గ్రామపంచాయతీ నూతన భవనాన్ని గ్రామ సర్పంచ్ మడపతి శరణ్, తాండూరు పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు.అనంతరం గ్రామ పంచాయతీ నూతన భవనంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆవరణలో మొక్కలు నాటి నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ శరణ్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా పాలన వ్యవస్థను నిర్వహించడం కోసం నూతన గ్రామ పంచాయతీ భవనం ఒక వేదికగా అవుతుందని చెప్పారు. పంచాయతీ సభ్యుల సహకారంతో గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రత్నమ్మ, మాజీ ఎంపీపీ రాం లింగారెడ్డి, ఉపసర్పంచ్ పద్మమ్మ, పలువురు స్థానిక ప్రజలు, యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

### - కండువాలు కప్పి ఆహ్వానించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి జనవరి 24(ప్రజా జ్యోతి):** మర్పల్లి మండలం పంచలింగాల్, తుమ్మలపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శని వారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలు వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో జరిగాయి. పంచలింగాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కె. శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాందాస్ గౌడ్ నాయకత్వంలో జి. లక్ష్మయ్య, బోయని ఆనంతి, పి. వసంత్, పి. ప్రదీప్, ఎం. శ్రీకాంత్, ఎం. శ్రీకాంత్ గౌడ్, పి. రవి, బి. పప్పీ, పి. రాజశేఖర్, ఎం. గణేష్ గౌడ్, పి. మహేష్?లతో పాటు సుమారు 70 మంది నాయకులు బీఆర్ఎస్?లో చేరారు. అదేవిధంగా తుమ్మలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకుల రాజు, దొడ్డ స్వామిదాస్, గొల్ల మల్లన్న, పసుల ఆశయ్య, పసుల శంకర్, గొల్ల బాబు తదితరులతో కలిసి మరో 30 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరగా, మొత్తం 100 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ నూతనంగా చేరిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మర్పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేసిన ఎనుముల తిరుపతిరెడ్డి :




**కొడంగల్ జనవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ :**ప్రభుత్వం రాయితీ పై అందిస్తున్న వ్యవసాయ పరికరాలను నియోజకవర్గ కేంద్రం లోని కాడ కార్యాలయంలో లో వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో దరఖాస్తు చేసుకున్న 12 మంది రైతులకు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి చేతుల మీదుగా రోటోవేటర్ , విత్తనం మరియు ఎరువులు వేసే గొర్రు, స్ట్రా బేలర్, పవర్ స్ప్రేయర్ల ను కొడంగల్ , బొమ్రాస్పేట్, దౌల్తాబాద్, దుద్యాల మండలాల రైతులకు వ్యవసాయ పరికరాలు కడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి , గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ ల తో కలిసి అందజేశారు. అనంతరం ఎనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై వ్యవసాయ పరికరాలు, పిచికారి యంత్రాలను అందిస్తుంది అని రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని రైతులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి టి రాజారత్నం మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ,జిల్లా లో మొత్తం 5, 678 వ్యవసాయ పరికరాలు 3.79 కోట్ల రూపాయల యాంత్రీకరణలు అందుబాటులో ఉన్నాయని వాటిలో ప్రస్తుతం 227 వ్యవసాయ పరికరాలను 52.55 లక్షలు విలువగల యాంత్రికరణలను రైతులకు అందజేయడం జరిగింది అని, సన్న చిన్నకారు, పెద్ద రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా వ్యవ సాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , ఏడిఏ శంకర్ రాథోడ్ , మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి పిఏసిఎస్ మాజీ చైర్మన్ శివకుమార్ గుప్త, మండల వ్యవసాయ అధికారులు శ్రీలత, లావణ్య, నాగరాజు, పోలప్ప ఎ.ఈ.ఓ లు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నాలాలో కట్టిన బేసిమెంట్ కూల్చివేత

### - ప్రజాజ్యోతి ఎఫెక్ట్...
### - స్పందించిన ఇరిగేషన్ అధికారులు






**పరిగి, జనవరి 24 (ప్రజాజ్యోతి):** కొత్తచెరువు నాలా కబ్జా అనే శీర్షికన ప్రజాజ్యోతి దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. పరిగి మున్సిపల్ పరిధిలోని కొత్తచెరువు వంతెన వద్ద నాలాలో బేసిమెంట్ వేసిన విషయమై ఇరిగేషన్ అధికారులు హైడ్రా తరహాలో చర్యలు చేపట్టారు. ఇరిగేషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిగి డిఈఈ కృష్ణారెడ్డి తన సిబ్బందితో వచ్చి కొత్తచెరువు నాలాలో కట్టిన బేసిమెంటును జెసిబి తో కూల్చివేశారు. కొత్తచెరువు నాలా బఫర్ జోన్ ను ఆక్రమిస్తూ ఎవరైనా నిర్మాణాలు చేపడితే ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. నాలా బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపటకుండా ఇరిగేషన్ అధికారులు చేపడుతున్న కృషిని రైతులు, మున్సిపల్ ప్రజలు అభినందించారు. ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### - కోత్లాపూర్ సర్పంచ్ రాగిణి శ్రీనివాస్

**బషీరాబాద్ జనవరి 24 ప్రజా జ్యోతి** అందరి సహకారంతో కొత్లాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ రాగిణి శ్రీనివాస్ అన్నారు. బషీరా బాద్ మండలం కొత్లాపూర్ గ్రామంలో శనివారం రోజు తొలి గ్రామ సభ నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంలో గ్రామానికి సంబంధించిన అభివృద్ధి వి షయాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంలో రాగిణి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య డ్రైనేజ్ విద్యుత్ దీపాలు సమస్యలు రాకుండా చూసు కుంటానని అన్నారు. గ్రామంలో ఎక్కడెక్కడ ఏ సమస్యలు ఉన్నాయని వార్డ్ మె ంబర్స్ తో చర్చించి గ్రామపంచాయతీకి వచ్చిన నిధులతో గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేణుక రమేష్, మిషన్ భగీరథ ఏఈ నవీన్ వార్డ్ మెంబర్స్ సాకు బాయ్ దేవి బాయ్ శాంతి భాయ్ సుశీల బాయ్ కృష్ణ లింగ సురేష్ అంగన్వాడి టీచర్ రత్నమాల ఏఎన్ఎం రేణుక సరిత స్వప్న ఆశ వర్కర్లు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సర్పంచులకు అండగా ఉంటాం

### - ఆర్. కృష్ణయ్య



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 24(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన బీసీ సామాజిక వర్గ సర్పంచు లకు పూర్తి స్థాయిలో అండగా ఉంటామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షు డు ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. స్థానిక గౌలి కార్ ఫంక్షన్ హాల్?లో నిర్వహించిన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన బీసీ సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టకుండా బీసీ సర్పం ఓచులను ఎవరైనా రాజకీయంగా ఇబ్బందులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. బీసీల రాజకీయ ఎదుగుదలకు అందరూ ఐక్యం గా పోరాడాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద పటేల్?తో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షకు రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ సంఘీభావం




**బోయిన్ పల్లి, జనవరి 24. (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి, వెంటనే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్?తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గత నాలుగు రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఐదవ రోజున రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి ఎమ్మెల్యే శ్రీ గణేష్?తో కలిసి సంఘీభావం ప్రకటించారు. కంటోన్మెంట్ ప్రజల న్యాయమైన డిమాండ్?కు తాను పూర్తి మద్దతుగా నిలుస్తానని స్పష్టం చేశారు. అనీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, కంటోన్మెంట్ బోర్డు విలీనం అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో చర్చించి, పార్లమెంటులో ప్రస్తావించి, కంటోన్మెంట్ ప్రజల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ, తన దీక్షకు సంఘీభావం తెలిపి, కంటోన్మెంట్ బోర్డు విలీనం అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చిన రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్?కు నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## హైదరాబాద్ మ్యావరిక్స్ రోటరీ క్లబ్ వారిచే ఎంబ్రాయిడరీ మెషిన్స్ విరాళం



**శేరిలింగంపల్లి,జనవరి 24 (ప్రజాజ్యోతి):** సిఆర్ ఫౌండేషన్ మహిళా సంక్షేమ వృత్తి నైపుణ్యం కేంద్రానికి హైదరాబాద్ మ్యావరిక్స్ రోటరీ క్లబ్ వారు రూ. 40 వేల విలువ చేసే రెండు ఎంబ్రా యిడరీ మెషిన్స్ విరాళంగా అందించారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డా. టి. సురేష్ బాబు, ఒకేషనల్ డైరెక్టర్ ఆశా ఆచార్య, సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అజయ్ కువార్,సభ్యులు కె. విజయ లక్ష్మి మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ శ్రీమతి జోస్యభట్ల కల్పన కు అందచేసారు. ఈ ఎంబ్రాయిడరీ మెషిన్స్ ద్వారా ఎక్కువ మంది మహిళలకు ఎంబ్రాయిడరీ నేర్పించగలమని, వారికి ఎంతో ఉపయోగం అని కల్పన పేర్కొని, రోటరీ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో సిఆర్ ఫౌండేషన్ కోశాధికారి చెన్న కేశవ రావు,మహిళా కేంద్రం సభ్యులు లలిత, ఉపాధ్యాయినిలు,శిక్షణ పొందుతున్న మహిళలు,సిఆర్ పాలిక్లినిక్ సభ్యులు డి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ సురేష్ మాటల్లాడుతూ... సీఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొని యాడారు. అలాగే ఈ మెషిన్స్ కి ఆర్థిక సహాయం అందించిన ఆశా ఆచార్య కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.